నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 26 మార్చి 2024 | www.navatelangana.com

జాతీయ స్థాయి పోటీలలో రాణించాలి

రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శోభన్ బాబు

నవతెలంగాణ-మనోహరాబాద్



మహారాష్ట్ర లోని ఛత్రపతి శివాజీ సంబాగ్ ఔరంగాబాద్‌లో ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే 36 వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్షిప్‌లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు రాణించాలని తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శోభన్ బాబు పేర్కొన్నారు. మెదక్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మనోహరాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ బాలికల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి శోభన్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శిక్షణ శిబిరంలో కోచ్ నేర్పిన మెళుకువలను సాధన చేసి జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభను చాటి తెలంగాణకు బంగారు పథకం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఇంటెలిజెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ గౌడ్, కోశాధికారి గోవర్ధన్ గౌడ్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, శ్రీనివాస్, శిక్షకుడు రవి పాల్గొన్నారు.

నిలిచివున్న లారీని ఢీకొట్టిన కారు

ఇద్దరికి గాయాలు, చికిత్స పొందుతూ ఒకరి మృతి

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో ఈ నెల 22న రాజీవ్ రహదారిపై నిలిచి ఉన్న లారీని కారు ఢీకొట్టిన సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయలయ్యాయి.ఈ ప్రమాద సంఘటన సోమవారం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం స్థానికులు కరీంనగర్ పట్టణంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు.గాయపడిన వారిలో జగిత్యాల పట్టణానికి చెందిన రాజకుమారి(42) చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.గాయపడిన మరో వ్యక్తి రవీందర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయకుండా రహదారిపై వాహనాన్ని నిలిపి ప్రమాదానికి కారమైన లారీ డ్రైవర్‌పై మృతురాలి కుమారుడు అనిల్ చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

సేవా దృక్పథంతో ముందుకు రావాలి

హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మహేష్

నవతెలంగాణ-మనోహరాబాద్



సేవా దృక్పథంతో మరికొన్ని కంపెనీలు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాంతో చాలామంది వృద్ధులకు సేవలను అందించవచ్చని హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నక్క మహేష్ పేర్కొన్నారు. హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాప్యంలో కంటి చూపుతో బాధపడుతున్న వారికి మైండ్ ట్రీ దాతల సహకారంతో తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలోని వృద్ధులకు హైదరాబాద్‌లోని పుష్పగిరి హాస్పిటల్‌లో కంటి శస్త్ర చికిత్సలు అందిస్తున్నారు. విడతల వారీగా మొత్తం 140 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నామని, మొదటి బ్యాచ్‌ను సోమవారం పంపించామని సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నక్క మహేష్ తెలిపారు. మైండ్ ట్రీ లాంటి కంపెనీలు అనేక మంది ముందుకు రావాల్సిన అవసరం ఉంని, వాళ్ళు ముందుకు రావడం వల్ల ఎంతో మంది వృద్ధులకు సేవలు అందించవచ్చని మహేష్ తెలిపారు.

825 గ్రాముల గంజాయి స్వాధీనం

5 మోటర్ సైకిల్లు,7 మొబైల్ ఫోన్లు స్వాధీనం

తొగుట సిఐ షేక్ లతీఫ్

నవ తెలంగాణ -రాయపోల్



గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉండి అసాంఘిక కార్యక్రమాలకు పాలుపడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని తొగుట సిఐ షేక్ లతీఫ్ అన్నారు.పోలీస్ కమిషనర్ డా బి. అనురాధ ఆదేశానుసారం గంజాయి ఇతర మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్ కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ ఎస్ఐ రఘుపతి, తన సిబ్బందితో కలిసి ఆదివారం మధ్యాహ్నం 3:00 గంటలకు రాయపోల్ గ్రామ శివారు అనాజీపూర్, కొత్తపల్లి ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి(21), కోనేరు మహేష్ బాబు(20), ఆరేపల్లి గ్రామానికి చెందిన గొల్ల రాజు(21), బాకీ రాజు (20), గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన పంజాల అనిల్ (25), దేవుని కృష్ణమూర్తి(25), అహ్మదిపూర్ గ్రామానికి చెందిన క్యామిడ్రి వంశీ(23) ఏడుగురు వ్యక్తులు 5 మోటార్ సైకిల్‌పై అనుమానాస్పదంగా తిరుగుతూ,పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకొని విచారించగా వారి వద్ద 825 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనాజిపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి స్వామి తన స్నేహితులతో కలసి భద్రాచలం కంది గూడెంకు వెళ్లి అక్కడ ఒక కిలో గంజాయి తీసుకునివచ్చి పై ఆరుగురు నిందితులు అందరూ కలిసి కొంత సేవించి మిగిలిన గంజాయి అమ్మి డబ్బులు సంపాదించుకుందామని నిర్ణయించుకొని, సమానంగా పంచుకున్నారు. ఒక్కొక్క ప్యాకెట్ 10 గ్రాములు తయారు చేసి రూ.300 కు గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలలో అమ్ముదామని వెళ్లచుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 5 మోటర్ సైకిల్లు,7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.గ్రామాలలో హొటల్లు, కల్లు డిపోలు,ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు కానీ కలిగి ఉన్నారని సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారు.వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాలలో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్నా మరియు విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించడం జరిగిందన్నారు.గంజాయి నిందితులను చాకచక్యంగా పట్టుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నందుకు రాయపోల్ ఎస్ఐ రఘుపతిని, సిబ్బందిని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపూర్ గ్రామాన్ని సందర్శించిన రవిబాబు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



సిద్దిపేట జిల్లాలోని అక్బర్ పేటబిభూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలో ముది రాజుల సామాజిక బహిష్కరణ విషయాన్ని తెలుసుకుని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిబాబు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సామరస్యపూరిత వాతావరణంలో అందరూ కలిసిమెలిసి ఉండేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చందు, లక్ష్మణ్, యాదగిరి, నందు, కనక మల్లేశం, రాజేష్, శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు.

దారి దోపిడి ముఠా అరెస్ట్, ఏడుగురు రిమాండ్

నవతెలంగాణ-పటాన్ చెరు



పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒంటరి మహిళలే టార్గెట్ చేస్తూ దారి దోపిడీకి పాల్పడుతున్న ఏడుగురు సభ్యులు ముఠాను పటాన్ చెరు పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి, క్రైమ్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కిష్టారెడ్డిపేట, ఇంద్రేశం, రామేశ్వరం బండ శివారులో నివాసం ఉంటున్న ఏడుగురు సభ్యుల ముఠా పారిశ్రామిక వాడలో ఒంటరి మహిళలనే టార్గెట్ చేస్తూదారి దోపిడీలకు పాల్పడుతున్నారు. సోమవారం మండలంలోని ఇంద్రేశం వద్ద ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్‌లో వాహనాలను తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోతున్న ఏర్పుల నర్సింలు, హరిజన నర్సింలు, నాందారి హన్మంతు, వడ్డే అంజమ్మ, విశ్లవత్ ఇందిర ఏలత, లక్ష్మి ఏదుర్గ, నిర్మలను పట్టుకొని తమ దైన శైలిలో విచారించగా ఒంటరి మహిళలే టార్గెట్‌గా దోపిడీ చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రెండు తులాల బంగారం,10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాపై పటాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయి. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.43 లక్షలు

నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.43,76,445 సమకూరినట్లు ఆలయ ఈవో బాలాజీ శర్మ సోమవారం తెలిపారు. 10వ వారం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసాదాల విక్రయం, విఐపి, వి వి ఐ పి దర్శనాలు, కళ్యాణం, అర్చన, అభిషేకం, తదితర అంశాల ద్వారా 23 వ తేదీన రూ. 4,77,648, 24 వ తేదీన రూ.34,98,777, 25 వ తేదీన రూ.4,00,020 ఆదాయం సమకూరింది.

కళ్యాణం.. వైభోగం..

కన్నులపండువగా బ్రహ్మారాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం
హాజరైన మాదవానంద సరస్వతీ స్వామి
కళ్యాణ వేడుకలను తిలకించిన గ్రామస్తులు

నవతెలంగాణ- కొల్చారం



కళ్యాణం వైభోగంగా కొనసాగింది. కొల్చారం మండలం పైతర గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నాగరాజు పంతులు, కృష్ణ త్రిపాఠిలతోపాటు ఇతర పురోహితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యతిథిగా శ్రీ శ్రీ శ్రీ మాదవానంద సరస్వతీ స్వామి హాజరై భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కళ్యాణ వేడుకలకు సంబంధించిన పట్టువస్త్రాలు, పుస్తె మట్టెలు, తదితర వస్తువులు గ్రామానికి చెందిన యెల్లుగారి రామకృష్ణారెడ్డి, శ్రీమతమ్మ దంపతుల కుమారులు ప్రవీణ్ చంద్రారెడ్డి, నిలీమా అలాగే నవీన్ చంద్రారెడ్డి, పల్లవి దంపతులతోపాటు శ్రీనివాస్ రెడ్డి, స్వేతా రెడ్డి దంపతులు స్వామివారికి అందజేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ వేడుకల్లో పాల్గొని కన్యాదానం చేశారు. వరుడి తరుపున ఎల్లుగారి ప్రసన్న, రాజిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతి ఏటా స్వామివారి కళ్యాణ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని తమవంతు సహకారం అందజేస్తూ స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించడమే తమకు సంతృప్తినిస్తుందన్నారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరమన్నారు. ఇందులోభాగంగా మంగళవారం తెల్లవారుజామున రథోత్సవం ఊరేగింపు ఉంటుందని, రథోత్సవానికి కావలసిన పూలమాలలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సహకరించిన ఆలయ కమిటీ సభ్యుల కృషి ఎనలేనిదని కొనియాడారు. అదేవిధంగా గ్రామానికి చెందిన ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీ దంపతులు కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కృష్ణ త్రిపాఠి, ఆలయ కమిటీ సభ్యులు చంద్రయ్య, లచ్చయ్య, మల్లేశం, సత్తయ్య, నర్సింలు, భానుప్రకాష్ రెడ్డి, వేదపండితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధుడి దారుణ హత్య

నవతెలంగాణ-కౌడిపల్లి



వృద్ధుడు దారుణ హత్యకు గురైన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి శివారులో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబీకులు పోలీసుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన రాజం భూమయ్య (70) ఆదివారం రాత్రి తన వ్యవసాయ పొలానికి కాపలా కోసం వెళ్ళాడు. ప్రతిరోజు వ్యవసాయ పొలానికి కాపలాగా వెళుతూ అడవి పందులు రాకుండా, పొలానికి బోరు నీరు పార పెట్టడానికి వెళ్తూ అక్కడే చెట్టు కింద మంచం వేసుకొని పడుకుంటాడు. రోజు మాదిరిగా ఆదివారం రాత్రి 8 గంటలకు ఇంట్లో భోజనం చేసి పొలానికి వెళ్ళాడని కుటుంబీకులు తెలిపారు. సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన రంగయ్య అనే వ్యక్తి భూమయ్య ఇంటికి పని నిమిత్తం వెళ్లి ఇంట్లో అడిగాడు. దీంతో భూమయ్య రాత్రి పొలానికి వెళ్లి ఇంకా ఇంటికి రాలేదు ఫోన్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని, పొలానికి వెళు ్త అక్కడ ఉంటాడని చెప్పారు. దీంతో రంగయ్య పొలానికి వెళ్లి చూడగా మంచంపై పడుకొని రగ్గు కప్పి ముఖం మాత్రమే గొడ్డలితో హత్య చేసిన రక్తపు మరకలు చూసి కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో కుటుంబ సభ్యులతో పాటు పలు గ్రామాల ప్రజలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి , టాస్కోఫోర్స్ సిఐ తిరుమలేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు భూమయ్యను మరొకచోట గొడ్డలితో ముఖంపై, వీపు బాగా నా గాయపరిచి చనిపోయాక వ్యవసాయ పొలంలో ఉన్న మంచంపై పడుకోపెట్టి ఎప్పటిలాగే పడుకునే విధంగా రగ్గులో టవలుతో కప్పి వెళ్ళిపోయారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. పండగ పూట ఈ హత్య మండలంలో కలకలం రేపింది. దీంతో చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల ప్రజలు హత్య జరిగిన వ్యవసాయ పొలంలోకి తరలివచ్చారు. అనంతరం క్లూస్ టీం ఆధారాలు సేకరించడంతోపాటు డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించాలని పోలీసులు కుటుంబ సభ్యులకు తెలపగా మృతికి గల కారణాలు, హత్య చేసిన వారు తెలిసేంతవరకు శవాన్ని ఇక్కడి నుంచి తీసుకుపోవద్దని కుటుంబీకులు, బంధువులు గంటపాటు నిరాకరించారు. సంఘటన స్థలానికి డీఎస్పీ వెంకట్ రెడ్డి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

కరాటేలో నీరజ్‌కు బ్లాక్ బెల్ట్



నవతెలంగాణ-పాపన్నపేట

మండలంలోని మినుపూర్ గ్రామానికి చెందిన నీరజ్ కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాడు. హైదరాబాదులోని బోడుప్పల్ ఐ స్పోర్ట్స్ అకాడమీలో సోమవారం నిర్వహించిన కరాటే బ్లాక్ బెల్ట్ పోటీలలో నీరజ్ బ్లాక్ బెల్ట్ సాధించాడు. ఈ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో పాల్గొన్నారు ఈ పరీక్షలకు నిర్వాహకులుగా రింగ్జాకి చోటకాన్ కరాటే క్లబ్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ క్లబ్ ఫౌండర్ మాస్టర్ నగేష్ వ్యవహరించగా నవీన్ మిథున్ లావణ్యాలు ఎగ్జామినర్స్ పర్యవేక్షకులుగా ఉన్నారు నీరజ్ గత ఐదు సంవత్సరాలుగా మెదక్ గుల్షన్ క్లబ్లో మాస్టర్ దినకర్ వద్ద కరాటేలో శిక్షణ పొందుతున్నాడు. నీరజ్ చదువుతోపాటు ఆటపాటల్లో కరాటేలో కూడా ఎంతో ప్రావీణ్యత కలవాడు. నీరజ్ చిన్నప్పటి నుంచి కరాటే నేర్చుకోవడం ఎన్నో కరాటే పోటీలలో పాల్గొని రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు కూడా సాధించాడు. నీరజ్ పాపన్నపేట్ మిన్పూర్‌కు చెందిన మంజుల శ్రీనివాస్ దంపతుల కుమారుడు. నీరజ్ చిన్నతనంలోని బ్లాక్ బెల్ట్ తీసుకోవడం వలన పలువురు ప్రశంసించారు.

వాడ, వాడలా హెూలీ సంబరాలు



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం కార్యకర్తలు, నాయకులు హెూలీ పండుగ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో ప్రతి ఇంట రంగుల కాంతులు విరజిల్లుతాయన్నారు. 6 గ్యారంటీ పథకాలతో నిరుపేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. రంగుల పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

ధూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం దూల్మిట్ట, మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి హెూలీ ఆడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-తొగుట

హెూలీ పండుగ సందర్భంగా తొగుట మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హెూళీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరి మీద ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రసాయనిక రంగులు చాలా వరకు నిషేధించారు. కేవలం రంగులు మాత్రమే చల్లుకోవడం విశేషం. తొగుట మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూలీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రంగుల పండుగ హెూలీ అంటే చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా రంగులను స్నేహితులపై, కుటుంబ సభ్యులు, బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే పండుగ. ఈ పండుగ శుద్ధ పౌర్ణమి నాడు వస్తుంది. కాముని దహనం చేస్తారు.

నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఘనంగా హెూలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి మండలంలో యువకులు విద్యార్థులు, మహిళలు అధికారులు ప్రజాప్రతినిధులు రంగు రంగులతో కూలి సంబరాలను నిర్వహించారు. పార్టీలకతీతంగా హెూలీ సంబరాలను నిర్వహించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పట్టణం, మండలంలో హెూలీ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హుస్నాబాద్‌లో వివిధ పార్టీల నాయకులు ఆనందోత్సవాల మధ్య రంగులు చల్లుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణ యువతలో ఉత్సాహం తెచ్చేది హెూలీ పండుగ సంబరాలేనని సిద్దిపేట జిల్లా వాలీబాల్ అధ్యక్షుడు నేతి చిన్న సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోట మైసమ్మ దేవాలయం నుంచి వివేకానంద విగ్రహం వరకు యువకులతో కలిసి సంబరాలు నిర్వహించుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో ఈ హెూలీ వేడుకలు నిర్వహించారు.

అభయ హస్త మిత్ర బృందం ఆధ్వర్యంలో

అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో హెూలీ పండుగ సంబరాలు అట్టహాసంగానిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం మిత్రబృందం అధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని హెూలీ అంటేనే సరదాల సంబరాల పండుగ అని అన్నారు. ఈ పండుగ అనాదిగా వస్తున్న సాంప్రదాయం అని హెూలీ పండుగ రోజున వివిధ రకాల సాంప్రదాయ రంగులు చల్లుకోవడం ఆనవాయితీగా



జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కాగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో హెూలీ పండుగలు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ సభ్యులు, సిద్దిపేట జిల్లా వాలీబాల్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్, పలువురు పట్టణ ప్రజలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభయహస్తం మిత్ర బృందం సభ్యులు కొమురవెల్లి రమేష్, నంగునూరి విజయ్, ఆకుల రాజు,సంపత్, బలేశం , కోల్గుర్ శ్రీను, కొండూరి నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అహ్మదిపుర్ గ్రామంలో

గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంల్లో సోమవారం హెూలీ పండుగ వేడుకలను చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా నిర్వహించుకున్నారు. హెూలీ పండుగ సంబరాలు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరింపజేసే పండుగే హెూలీ పండుగ అని, కుల మతాలకు అతీతంగా పండుగ వేడుకలను నిర్వహించారు.

ప్రైవేట్ పాఠశాల యజమాన్యాల ఆధ్వర్యంలో

గజ్వేల్ పట్టణంలో హెూలీ పండుగ సందర్భంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సంబరాలు నిర్వహించుకున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు గజ్వేల్‌లో సంబరాలు చేసుకున్నారు. ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

19వ వార్డులో

గజ్వేల్ పట్టణ పరిధిలోని 19వ వార్డు ప్రజలకు దేశపతి రాజశేఖర్ శర్మ వేద పండితులు నిర్ణయానుసారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ 19వ వార్డు కౌన్సిలర్ గుంటుకు శిరీష రాజు ఆధ్వర్యంలో ఆదివారం 7-30గం లకు కామ దహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం వార్డులో హెూలీ పండుగ సందర్భంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి వార్డ్ ప్రజలు, నాయకులు, వార్డ్ సభ్యులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుకుంటున్నారు.





















న్యాల్‌కల్ మండలానికి చేరుకున్న పాదయాత్ర

నవతెలంగాణ-న్యాల్‌కల్



45వ వార్షిక అమరతిథి బర్దిపూర్ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో అవధూత గిరి మహారాజు, న్యామతాబాద్ విశ్వనందగిరి మహరాజ్ పాల్గొని బెల్లాపూర్ నుంచి ప్రారంభించిన పాదయాత్ర, పల్లకి రథయాత్ర సోమవారం న్యాల్‌కల్ మండలానికి చేరుకున్నది. మండలంలోని మిర్జాపూర్(ఎన్), రుక్మాపూర్, హద్నూర్, న్యామతాబాద్ ప్రధాన చౌరస్తా రోడ్డుగుండా ఈ యాత్ర సాగింది. యాత్ర బృందానికి స్థానిక భక్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతీయేడు ఈ పాదయాత్రగా బర్దిపూర్ వరకు కొనసాగుతుంది. ఈ పాదయాత్రలో సిద్దేశ్వర మహారాజ్, కాంగ్రెస్ నాయకులు, మిర్జాపూర్ (ఎన్) భాస్కర్ రెడ్డి, భక్తులు తదితరులున్నారు.

అనుమతుల్లేని వెంచర్ల కూల్చివేత



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలో 'అనుమతులు లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి' అనే పేరిట నవతెలంగాణ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్ల ప్రహరి గోడ నిర్మాణాలను సోమవారం నేలమట్టం చేశారు.



నవతెలంగాణ స్పందన



బి.బి పాటిల్ సమక్షంలో బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బి.బి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండలంలోని మామిడ్గి శివారులో గల ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల సీనియర్ నాయకులు రాజోల పాండురంగారావు పాటిల్, బసంత్‌పూర్ అడ్వకేట్ పాండురంగారెడ్డి, మామిడ్గి శరణయ్య స్వామి, మల్లప్ప, సిద్దారెడ్డి, శ్రీనివాస రెడ్డితోపాటు పలువురు బి.బి పాటిల్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బి.బి పాటిల్ మాట్లాడుతూ..ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయట్లేదన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రజల కోసం తీసుకువచ్చారన్నారు. అందుకే కేంద్రంలో మరోసారి బీజేపీ రావడానికి తమను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఓంకార్, నౌబాద్ జగన్, మల్లేష్, రేజింతల్ ప్రభుచారి, శ్రీనివాస్ రెడ్డి, ఏక్నాథ్ పాటిల్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బలోపేతానికి కృషి చేస్తా

పార్టీ పటాన్‌చెరు నూతన కార్యదర్శి ఎం.డి వాజీద్ అలీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ నూతన కార్యదర్శి ఎండి వాజీద్ అలీ అన్నా రు. పటాన్‌చెరు పట్టణం లోని శ్రామిక్ భవన్‌లో సోమవారం జరిగిన ఏరియా కమిటీ సమావేశంలో ఎండి .వాజిద్ అలీని ఏరియా కమిటీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులుగా పెంటయ్య, జయకుమార్ ఎన్నిక య్యారు. ఇప్పటి వరకు ఏరియా కార్యదర్శిగా ఉన్న నర్సింహరె డ్డిని పార్టీ అన్ని బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు. ఈ ఏరియా కార్యదర్శి వాజిద్ అలీ మాట్లాడుతూ.. పటా న్‌చెరు ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తాన న్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానన్నారు.



అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ వైయస్సార్ కాలనీకి చెందిన బీహార్ రాష్ట్ర వాసి సరిత తివారి(55) అనారోగ్యంతో బాధప డుతూ సోమవారం మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకుడు వి.ప్రవీణ్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనం తరం కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ తరపున రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందించారు. మానవీయ కోణంలో ముందుకు వచ్చి దాతృత్వాన్ని చాటిన యువ నేతకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చక్రపాణి, జంగిరెడ్డి, శ్రీను, శ్రీనివాస, నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిరంజన్, రమేష్, జగన్, సురేష్, అనుప్, బాధిత కుటుంబ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాలనీవాసులు సైతం..

వలస కుటుంబానికి చెందిన మహిళ మృతి చెందడ ంతో చలించిన కాలనీ వాసులు మానవత్వ దృక్పథంతో ముందుకొచ్చి పోగుచేసిన రూ.12,300 నగదును అంత్యక్రియల నిమిత్తం బాధిత కుటుంబానికి అందజేశారు. కష్ట సమయంలో తోడుగా నిలిచిన కాలనీవాసులకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కొండాపూర్

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్వర్యంలో కొండాపూర్ బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నేడు(మంగళవారం) ఉదయం 11 గంటలకు పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించను న్నట్టు పార్టీ మండలాధ్యక్షుడు ఎం.విఠల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి హాజరవుతారన్నారు. కాబట్టి పార్టీ కుటుంబ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



అంబేద్కర్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కొండాపూర్

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కొండాపూర్ మండలాధ్యక్షులు మోహన్ రాజు ఆధ్వర్యంలో దొబ్బకుంటతాండాలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎల్.రవి, ఉపాధ్యక్షులుగా ఆర్.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా బి.నామ్య కోశాధికారిగా ఎల్.దేవిదాస్, ఆర్గనైజ్ సెక్రటరీగా ఆర్.జీవన్, స్పోర్ట్స్ విభాగం ఎన్.నరేష్, సోషల్ మీడియా వర్ధన్, పత్రిక ప్రకటన ఎల్.నవీన్, సలహాదారులుగా బి.శ్రీకాంత్, ఎల్ రాహుల్, బి.నికేష్,బి. నాగేష్, బి.మహేష్, ఎల్.రాహుల్, ఎన్.నరేష్, సి.రవి, ఎన్.మోహన్, ఆర్.రవి, ఆర్.వినోద్‌తో నూతన కార్యవర్గ ఏర్పాటు జరిగింది.

ఉత్సాహంగా హోలీ సంబురాలు

హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా హోలీలో పాల్గొని.. రంగులు జల్లుకున్నారు. అధికారులు సైతం ఈ సంబురాల్లో పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. చిన్న పిల్లల కేరింతల మధ్య చిన్నా పెద్ద తేదా లేకుండా ప్రతీ ఒక్కరూ హోలీ సంబురాల్లో మునిగిపోయారు.



















నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెూలీ వేడుకల్లో ఎస్పీ చెన్నూరి రూపేష్ స్వయంగా పాల్గొని.. సిబ్బందితో కలిసి హెూలీ వేడుకను జరిపారు. అనంతరం మాట్లాడుతూ.. ముందుగా ప్రతీ ఒక్కరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ రంగులు అందరి కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కాగా హెూలీ వేడుకలు జరిగేటప్పుడు కలర్స్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా డే అండ్ నైట్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేసినట్టు చెప్పారు. అన్ని మతాలకు చెందిన పండగలు ఏక కాలంలో రావడంతో జిల్లా ప్రజలు ఒకరి మత సాంప్రదాయాలను ఒకరు గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, పట్టణ ఇన్‌స్పెక్టర్ యన్. భాస్కర్, ఆర్.ఐ. రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఎస్ఐ. యాదవరెడ్డి, ఆర్ ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో హెూలీ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. మన జీవితంలోని సంతోషం, ఆనందం, అద్భుతమైన భావ స్రవంతులకు ప్రతీక హెూలీ అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గణేష్, అఖిల్, రాహుల్,మహేష్, శ్రీకాంత్, పన్ను తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లు మరియు తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లో హెూలీని ఘనంగా జరిపారు. ఉదయాన్నే ప్రజలు ఒకరి ఇంటికి మరొకరు వెళ్లి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగులు పూసుకున్నారు. రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో జరిగిన హెూలీ పండుగ వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ పాల్గొని.. కాలనీ వాసులతో కలిసి వీధులలో పర్యటించారు. కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా కాలనీలో అంద రూ కలిసికట్టుగా సంతోషంగా హెూలీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల్లో ఘ నంగా హోలి సంబురాలు జరిగాయి. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఈ పండుగను జరుపుకున్నారు. పలు గ్రామాల్లో యువకులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవంలో పాల్గొని రంగులు చల్లుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పుల్కల్ ఎస్సై నరేష్ చర్యలు చేపట్టారు.

జిన్నారం : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో హెూలీ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం, నృత్యాలు చేయడం, ఊరేగింపుగా స్వాగతం పలకడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.పలువురు స్థానిక నాయకులు, యువకులు, పిల్లలు, వృద్దులు, మహిళలు వేడుకల్లో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట మున్సిపల్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో హెూలీ పండగ సంబురంగా జరిగింది. ఒకరి కొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సంబురాల్లో మున్సిపల్ కౌన్సిలర్‌లు ఆకుల చిట్టి బాబు, కోరబోయిన నాగరాజ్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు, క్రాంతి యువజన సంఘాల నాయకులు, బృందావన్ కాలనీలో కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రేమ్ కుమార్, తదితరులు సంబరాలు జరిపారు.

మునిపల్లి : మండల కేంద్రమైన మునిపల్లితో పాటు ఆయా గ్రామాల్లో హెూలీ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామాల్లో చిన్నా, పెద్ద భేదం లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు.

రోడ్లు వేశారు.. నీరు మరిచారు

- క్యూరింగ్ పట్టించుకోని కాంట్రాక్టర్లు
- కోట్ల రూపాయలు వృథా చేస్తున్నారని

పలువురి మండిపాటు

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండలంలో సుమారు రూ.41 కోట్ల నిధులతో ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు వేసేందుకు ఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు మంజూరయ్యాయి. దాంతో ఒక్కో గ్రామానికి రూ.10 లక్షల నుంచి 20 లక్షల వరకు కేటాయిస్తూ రోడ్లు వేయిస్తున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నా.. రోడ్ల నిర్మాణాల్లో మాత్రం కాంట్రాక్టర్లు ఇష్టారీతున వ్యహరిస్తున్నారు. ఇష్టానుసారంగా రోడ్లు వేసి.. వాటికి నీటిని కూడా పట్టట్లేదు. వాస్తవానికి ఓ రోడ్డు నిర్మాణం జరిగితే.. సుమారు 15 రోజులపాటు క్యూరింగ్ చేపట్టి.. రోడ్డుకు మంచిగా నీటిని పట్టించాలి. అప్పుడే రోడ్లు ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. అయితే మండలంలో చేపడుతున్న రోడ్లకు క్యూరింగ్ చేయకపోవడంతో.. ఇప్పటికే చాలాచోట్ల పగ్గులు వచ్చాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయలను వృథా చేస్తున్నారని మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తే.. పరిస్థితి ఇలా ఉండేది కాదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి.. రోడ్లకు క్యూరింగ్ జరిగేలా చూడాలని కోరుతున్నారు.

అంతేకాకుండా పలు గ్రామాల్లో మురికి కాలువలు లేక ప్రజలు నానా అవస్థలు పడు తున్నారని.. ఈ విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం లేకుం డా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి మురికి, కాలువలు అవసరమున్న చోట సీసీరోడ్లు వేయించాలని కోరుతున్నారు. అందోల్ నియోజకవర్గం నుంచి గెలుపొం దిన మంత్రి దామోదర్ రాజనర్సింహ తమ మండలం పై ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



కార్యకర్తల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ





నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని అంతర్గామా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తల్లి ఇటీవల మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని గారిడేగావ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దొండేరావుకి ఇటీవల ఆపరేషన్ అయి.. స్వగృహానికి తిరిగి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఆయన్ను భూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ అంజయ్య, నాయకులు ప్రభాకర్, పవర్ సింగ్, మల్గొండ, సంతు,మాజీ సర్పంచ్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో మాజీ ఎమ్మెల్యే..



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని అంతర్గమ గ్రామంలో సోమవారం నిర్వహించిన బీరప్ప మరియు కామరతుల కళ్యాణ మహెూత్సవంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీపీ మైపాల్‌రెడ్డి, కురుమ సంఘం తాలాకా అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్గొండ సిర్గాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షులు సంతు, కురుమ సంఘం నాయకులు బీరుగొండ, నర్సగొండ, మల్గొండ, అంజిగొండ, సాయిగొండ, నాయకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ జేఎన్‌యూలో ఎస్ఎఫ్ఐ విజయం పట్ల సంబురాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఢిల్లీ జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘన విజయం సాధించడం పట్ల సోమవారం సంగారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రోళ్ల మహేష్, నల్లవల్లి రమేష్‌లు మాట్లాడుతూ.. దేశంలో విద్యార్థులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు చేస్తూ శాస్త్రీయమైన విద్యా విధానం కోసం కృషి చేస్తున్న ఎస్ఎఫ్ఐ లెఫ్ట్ కూటమినే విద్యార్థులు గెలిపించారన్నారు. దేశంలో మతోన్మాదం పేరుతో జరుగుతున్న కుట్రలను జేఎన్‌యూ విద్యార్థులు అధ్యయనం చేసి.. మతోన్మాద ఏబీవీపీని ఓడించారన్నారు. అంటే దేశానికి వాళ్ళతో పెద్ద ప్రమాదమని గమనించి మతోన్మాద ఏబీవీపీ సంఘాన్ని విద్యార్థులు ఓడించారన్నారు. 42 స్థానాలగాను 30 స్థానాలు ఎస్ఎఫ్ఐ కూటమి క్లీన్ చేయడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో కూడా మ తోన్మాద బీజేపీ కూలిపోవడానికి ఇదే నిదర్శనమన్నారు. మతపరమైన బీజేపీని ఓట్లతో ఓడించాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కూటమిని గెలిపించిన జేఎన్‌యూ విద్యార్థులకు జేజేలు తెలిపారు.

గీతం స్కాలర్ రేఖకు పీహెచ్‌డీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని రేఖ రాయిపేట్ జై చందర్‌ను డాక్టరేట్ వరించింది. 'అనిశ్చితి పరిమితులతో కూడిన బలమైన విరామం- విలువ గల ఆప్టిమైజేషన్ సమస్యలకు కొంత సహకారం' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణ కుమ్మరి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అనిశ్చిత డేటాతో ఆప్టిమైజేషన్ సమస్యలను నిర్వహించడానికి రేఖ పరిశోధన బలమైన ఆప్టిమైజేషన్ మెథ డాలజీలపై దృష్టి సారించిందన్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), బిగ్ డేటా, కృత్రిమ మేధ వంటి సాంకేతికతలు పెరుగుతున్న వినియోగంతో, విస్తారమైన, విభిన్నమైన డేటా విశ్లేషణ కీలకంగా మారినట్టు తెలిపారు. ఈ సిద్ధాంత వ్యాసం, ఆప్టిమైజేషన్ సమస్యలలో అనిశ్చితిని పరిష్కరించడానికి వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టిందన్నారు. వివిధ రకాల బలమైన ఆప్టిమైజేషన్ సమస్యలకు శాడల్ పాయింట్ పరిస్థితులు, పరిష్కారాలను పరిశీలిస్తుందని డాక్టర్ కృష్ణ వివరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

కుల మతాలకు అతీతంగా హెూలీ



నవతెలంగాణ-మద్దూరు

కుల మతాలకు అతీతంగా ప్రజలు హెూలీ పండుగను చేసుకుంటారని మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ అన్నారు. హెూలీ పండుగ సందర్భంగా పోలీస్ స్టేషన్లో సిబ్బందితో కలిసి ఎస్సై హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలలో హెూలీ పండుగ సందర్భంగా చిన్నారుల నుంచి పెద్దల వరకు కుల మతాలకు అతీతంగా హెూలీ పండుగను రంగులు చల్లుకుంటూ ఘనంగా నిర్వహించారు.

ఘనంగా హెూలీ వేడుకలు

నవతెలంగాణ-నంగునూరు



హెూలీ పండుగను పురస్కరించుకొని నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం మహిళలు, సబ్బండవర్గాలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా హెూలీ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలో సొసైటీ చైర్మెన్ కోల రమేష్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎం.డీ.రహీం పాషా, మాజీ ఎంపీటీసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, న్యాయవాది, మాజీ ఎంపీటీసీ సిరికొండ మణి, ఉపాధ్యాయులు కె.నర్సింహ్మా రెడ్డి, వేముల రాజమౌళి, కారంపురి శ్రీనివాస్, నాయకులు దేవులపల్లి కనకయ్య, సనాదుల బాల పోచయ్య, రాజేందర్ రెడ్డి, సంపత్, హమాలి సంఘము నాయకులు అనరాజు ఎల్లయ్య,బాల్ రాజు, శ్రీనివాస్, మండలంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరిని కనువిందు చేస్తున్న రాజీవ్ పార్క్

- చిన్నా పెద్దలను ఆకట్టుకుంటున్న పార్క్

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో అందరిని కనువిందు చేసేలా రాజీవ్ పార్కును తీర్చిదిద్దారు. నిత్యం ప్రజలు, చిన్నారులతో పార్కు కళకళలాడుతుంది. 2004లో అప్పటి టూరిజం శాఖ మంత్రి డాక్టర్ జే గీతారెడ్డి తన జన్మదిన కానుక గజ్వేల్ పట్టణం రాజిరెడ్డిపల్లి సమీపంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. గజ్వేల్ పట్టణ ప్రజలకు పార్కు వస్తే అన్ని సౌకర్యాలు ఉండాలని ఉద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేయగా విజయవంతంగా కొనసాగింది. 2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కావడం గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి గజ్వేల్లో పర్యటించిన సందర్భంలో పార్కులు మరింతగా పునరుద్ధించాలని ఆదేశించారు. పార్కు చిన్నగా ఉందని పక్కకు ఉన్న స్థలాన్ని మరింతగా తీసుకొని పార్క్ పెంచాలని సూచించడంతో అప్పటి స్పెషల్ అధికారి హనుమంతరావు పాత పార్కు తొలగించి కొత్త పార్కు 2016లో శంకుస్థాపన చేశారు. పార్కు కోసం మరిన్ని నిధులు కేటాయించి పునరుద్ధరణ జరిపి ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చివరి దశలో ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ప్రారంభించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏకైక పార్కుగా రాజీవ్ పార్క్ మాత్రమే ఉంది. ప్రస్తుతం పార్కు అందుబాటులో రావడం వల్ల స్థానిక ప్రజలు ఉదయం సాయంత్రం పార్కు వెళ్లి కాలక్షేపాలు చేస్తున్నారు. పెద్దలు చిన్న తేడా లేకుండా పార్కు వెళ్లి వస్తున్నారు. మున్సిపల్ అధికారుల సమక్షంలో పార్కులో అన్ని వసతులు ఇంకా పూర్తి కాలేదు. గతంలో పార్కులో బేకరీ, టీ ఉండేది కానీ ప్రస్తుతం వాటిని ఇంకా అందుబాటులో తీసుకురాలేదు. చిన్న చిన్న ఫంక్షన్లకు ఏర్పాటు చేసుకునేలా పార్కులో నిర్మాణం చేశారు. పుట్టినరోజు, ఇతర సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలకు ఏర్పాటు చేసుకునేందుకు వేదికను ఏర్పాటు చేశారు. పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడంతో వారిని భారీగా ఆకట్టుకుంటుంది. మానవ చేతుల రూపంలో చాలా చోట్ల వేదికలు ఏర్పాటు చేశారు. జింకలు పలుచోట్ల ఏర్పాటు చేయడం వల్ల పార్కు ఆకర్షణ అందంగా అందరి ఆకట్టుకుంటుంది. చిన్నలు పెద్దలు కూర్చునేలా అక్కడ కుర్చీలు బెంచీలను ఏర్పాటు చేశారు. పార్క్ మొత్తం ఆకుపచ్చ గ్రాస్ ఏర్పాటు చేయడం వివిధ రకాల చెట్లను మొక్కలు నాటి మున్సిపల్ సిబ్బంది నిత్యం శుభ్రంగా ఉంచుతున్నారు. వాటర్ ఫైర్‌ను ఏర్పాటు చేశారు. వాటర్ ఫైర్ పలువురి ఆకట్టుకుంటుంది.









గతంలో కూడా రూ.50 లక్షలు వెచ్చించి పార్కులు రూపుదిద్దుకోగా ప్రస్తుతం రూ.50 లక్షలతో పార్కును పూర్తి చేశారు. మరికొంత పనులు ఉన్నప్పటికీ ప్రజలు నిత్యం సందర్శన కనిపించడంతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఏకైక పార్కుగా ఉన్నది. ప్రజ్ఞాపూర్ గ్రామంలో కూడా మరో పార్కును ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పాలకులు పట్టించుకోలేదు. స్థానిక కౌన్సిల్ సభ్యులు అనేకసార్లు అప్పటి మంత్రులు దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోయింది. ఇదిలా ఉండగా హౌసింగ్ బోర్డ్ సమీపంలో హెర్బల్ పార్క్ ఉన్నప్పటికీ అందులోకి ప్రజల సందర్శనకు అవకాశం లేకపోయింది. పాండవుల చెరువు పై పార్క్ ఏర్పాటు చేయగా అక్కడ కూడా పూర్తిగా ఎండిపోతున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు ఏకైక పార్కు రాజీవ్ పార్కుగా ఉన్నది. మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ సమీపంలో 175 ఎకరాల్లో అర్బన్ పార్క్ నిర్వహించినప్పటికీ పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడం వల్ల ప్రత్యేక వాహనాలలో మాత్రమే అక్కడికి వెళ్ళవలసి వస్తుంది. దీంతో గజ్వేల్ పట్టణంలో ఉన్న పార్కు ప్రజల సందర్శన ఎక్కువవుతుంది. ఇంకా టికెట్ ఖరారు చేయలేదు. అయినా ప్రజల సందర్శనం చిన్నారుల కేరింతలు పార్కులో నిత్యం కనిపిస్తున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో 50 వేల జనాభా తోపాటు వివిధ ప్రాంతాల నుంచి మరో 50 వేల మంది ప్రజలు రాకపోకలు సాగిస్తారు. కాలక్షేపం చేయాలంటే ఒకే ఒక పార్క్ ఉండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఉద్యోగులు, ఇతర వ్యాపారాలు చేసుకునే కుటుంబాలు సాయంత్రం పూట పిల్లాపాపలతో పార్కు వస్తున్నారు. మరికొందరు హెర్బల్ పార్క్ కూడా సందర్శనకు అనుమతించాలని కోరినప్పటికీ ఇప్పటివరకు అమల్లోకి రాలేదు. ఉన్న ఒక్క పార్కు అలసట తీర్చుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అంటున్నారు. చల్లని కబుర్లు మంచి వాతావరణం పిల్లల కావలసిన ఆట వస్తువులు ఏర్పాటు చేయడం వల్ల పార్కు వైపు ప్రజలను ఆకర్షిస్తుంది. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మరిన్ని పార్కులు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మార్పీఎస్ అసెంబ్లీ కన్వీనర్‌గా రమేష్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్‌గా శనిగరి రమేష్ మాదిగ ని నియమించినట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ తెలిపారు. ఆదివారం సిద్దిపేటలో నిర్వహించిన కార్యవర్గంలో నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకే పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన రమేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్ బాధ్యతలు ఇచ్చిన ఎమ్మార్పీఎస్ ఫౌండర్ మంద కృష్ణ మాదిగ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నేత మైస రాములు మాదిగలకు కృతజ్ఞతలు తెలిపారు.

కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్‌కు ప్రసాదాలు, స్వామివారి ప్రతిమను అందించారు. అనంతరం ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్మాణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బాలాజీ శర్మ, ఏస్ ఐ నాగరాజు, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సిబ్బంది అర్చకులు ఒగ్గు పూజారులు తదితరులు ఉన్నారు

చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-చేర్యాల



చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేర్యాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. మృతుని తండ్రి బుట్టి నరసింహులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన యువకుడు బుట్టి నవీన్ కుమార్ (26) తాత్కాలికంగా కార్ డ్రైవర్ గా పనిచేస్తుంటాడు. తనకు స్వంతంగా కారు కొనియ్యమని తండ్రితో గొడవపడి ఇంట్లోనే ఉండడంతో కొద్ది రోజులలో కారు తీసుకుందామని, ఇలా ఎన్ని రోజులు ఇంట్లోనే ఉంటావని తండ్రి మందలించడంతో ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయి, పట్టణ శివారులోని వారి సంబంధీకుల వ్యవసాయ బావి వద్ద నవీన్‌కుమార్ చెట్టుకు ఉరి వేసుకొని ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

హై మాస్ట్ లైట్లు ఏర్పాటు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ఉమామహేశ్వర దేవాలయం ప్రధాన ద్వారం దగ్గర హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులను సోమవారం ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ఆలయ కమిటీ సభ్యులు తూమ్ శ్రీధర్ లు పనులను పర్యవేక్షించారు. పనులు వేగవంతం చేస్తామని బ్రహ్మోత్సవాల నాటికి అన్ని పనులు పూర్తి చేస్తామని నిర్వాహకులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రూప్స్ పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-సిద్దిపేట:

కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉద్యోగాల కొరకు టి ఎస్ ఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలల పాటు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారిని కవిత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గ్రూప్ 1,2,3,4, ఎస్ ఎస్. ఎస్.సి, ఆర్ ఆర్ బి, బ్యాంకింగ్, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల కోసం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 లోగా స్థానిక టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్లో స్పాట్ అడ్మిషన్లు తీసుకోనున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించబడతాయని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్ 9553167760 లో సంప్రదించాలని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయం, పదవ తరగతి, డిగ్రీ, , ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో లతో స్పాట్ అడ్మిషన్లకు రావాలని సూచించారు.

సాంప్రదాయ రంగులతో హెూలీ పండుగ

నవతెలంగాణ-నార్సింగి



అన్ని పండుగలలో హెూలీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని, చెడుపై మంచికి కలిగిన విజయాన్ని గుర్తు చేసుకుంటూ ఈ పండగను చేసుకుంటారని ఎంపీపీ చిందం సబిత రవీందర్ పేర్కొన్నారు. పురాణాల ప్రకారం పూర్వంలో హెూలిక అనే రాకాసి ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతుంటే ప్రజలందరూ కలిసి దేవున్ని ప్రార్థించగా, ఆ దేవుడు హెూలికను దహనం చేశాడు. అప్పుడు ప్రజలందరూ ఆనందోత్సవాలతో రంగులు చల్లుకొని పండుగ చేసుకున్నారు. ఆనాడు చెడుపై మంచికి కలిగిన విజయాన్ని గుర్తుగా ఇప్పటికీ పండుగకు ఒక రోజు ముందు హెూలికా దహనం జరిపి మరుసటి రోజు హెూలీ పండుగను చేసుకుంటారన్నారు. మండల వ్యాప్తంగా ఆదివారం అన్ని గ్రామాలలో కాముని దహనం చేశారు. సోమవారం ఉదయం నుంచి యువకులు మహిళలు పెద్ద ఎత్తున హెూలీని సంబరంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల పరిధి గ్రామమైన శేరిపల్లిలో రసాయనిక రంగులు కాకుండా పూర్తిగా సాంప్రదాయ రంగులతో పండుగను నిర్వహించారు. పండుగకు రెండు వారాల మునుపు అడవి నుంచి గోబీ పూలను సేకరించి వాటిని ఎండబెట్టి, అనంతరం వాటిని నీళ్లలో ఉడికించి తయారు చేసిన రంగు నీళ్లతో, కుంకుమ, పసుపును జల్లుకుని, ఒకరిపై ఒకరు రంగు నీళ్ళు జల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంత

- వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి
- ఆలయానికి శఠ గోపం అందజేత



నవతెలంగాణ-మర్కుక్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకుంటే మానసిక ప్రశాంతతతో పాటు సరైన జీవన శైలి సమకూరుతుందని వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామంలో గల రంగనాయక స్వామి ఆలయానికి 500 గ్రాముల వెండి శఠ గోపం ఆయన వారి కూతురు ఇనకొండ ప్రణీత రెడ్డి, మనవరాలు అక్షిత రెడ్డి, మనుమడు భవిక్ రెడ్డితో కలసి ఆలయ పూజారి కార్తీక్ శర్మ, ఆలయ నిర్వహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆలయాన్ని దర్శించుకొని శఠగోపం ఇస్తానని మొక్కుకున్నానని, తమ పుట్టిన రోజు సందర్భంగా ఆలయానికి శఠగోపం అందజేయడం జరిగిందన్నారు. మనం సంపాదించిన దాంట్లో నుంచి దైవకార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అనంతరం ఆలయ నిర్వహకులు చంద్రారెడ్డిని శాలువతో సన్మానించి, కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయల పూజారి కార్తీక్ శర్మ, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, నాయకులు చెప్యాల శ్రీనివాస్ రెడ్డి(డిఎస్ఆర్), మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సాయిని మహేష్ , సుర్వీ బాలనర్సయ్య, గుండా శ్రీనివాస్ గుప్త, టి.రమేష్ గుప్త, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, జి. నాగేందర్, మేర నాగరాజు, బొద్దిల భాస్కర్, సత్యనారాయణ గుప్త, గుప్త, తదితరులున్నారు.

సిద్దిపేట మతసామరస్యానికి ప్రతీక

- జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మతసామరస్యానికి ప్రతీక అని జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. మినీ జెరూసలేమ్ యాత్రకు వెళ్తున్న పాస్టర్లను కుల మతాలకతీతంగా సోమవారం హిందూ, ముస్లింలు కలిసి వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట నుంచి మినీ జెరుసలెం ఘట్కేసర్‌కు 150 మంది పాస్టర్లు బయలుదేరారని, అమర్నాథ్, కేదార్నాథ్ వెళ్లే హిందువులకు, హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు, జెరూసలేం యాత్రకు వెళ్లే క్రిస్టియన్లకు హరీష్ రావు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తున్నారన్నారు. 150 మంది పాస్టర్లు తలపెట్టిన మినీ జెరూసలేమ్ యాత్ర సజావుగా సాగి క్షేమంగా తిరిగి రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

కొంకుల్ల ఎల్లయ్యకు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పురస్కారం

నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ జానపద ఆశ్రిత కళారూపాల్లో ఒకటైన గోత్రాల కళాకారుడు కొంకల్ల ఎల్లయ్యకు పొట్టి శ్రీ రాములు తెలుగు యూనివర్సిటీ పురస్కారం లభించింది. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రతి ఏడాది ప్రతిభ పురస్కారలతో సత్కరిస్తుంది. ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్‌కు చెందిన జానపద కళాకారుడు కొంకుల్ల ఎల్లయ్యను ఎంపిక చేసింది. ఈ నెల 28న హైదరాబాద్ లో వర్శిటీలో ఎల్లయ్యను పురస్కారంతో సత్కరించి, 20,116 నగదు పురస్కారాన్ని అందుజేయనున్నారు. తన తండ్రి నుంచి వచ్చిన కళను 75వ ఏటా కూడా కొడుకు సంతోష్‌తోపాటు, మరి కొందరి సహకారంతో జానపద కళా రూపాలు ప్రదర్శిస్తూ జీవితం గడుపుతున్నాడు. సత్యహరిశ్చంద్ర, చెంచు లక్ష్మి, భక్త ప్రహ్లాద, సత్యవర్మ, గంగా కళ్యాణం మొదలగు జానపద కళా రూపాలు ప్రదర్శిస్తూ ఉన్నారు. వీరు తెలంగాణ ప్రాంతాల్లోనే కాకుండా.. మహారాష్ట్రలోని తెలుగు వారు నివసించే ప్రాంతాల్లో కూడా వీరు కళా రూపాలని ప్రదర్శిస్తూ ఉంటారు. వీరికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదు. ఈ జానపద గోత్రాల కళా రూపాలను ప్రదర్శిస్తూ, వాటిని కాపాడుతూ దయనీయమైన జీవితం గడుపుతున్నారు. ఇలాంటి కుటుంబాలు ఇబ్రాహీం నగర్‌లో పన్నెండు కుటుంబాల వరకు ఉన్నాయి. వీరికి సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ వారు నగదు,



పురస్కారం, వెన్నెల సాహితీ పురస్కారం మొదలగు పురస్కారాలు లభించాయి. తెలంగాణ రచయితల వేదిక మీద వీరు తమ కళారూపాన్ని ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నారు. పొట్టి శ్రీ రాములు యూనివర్సిటీ పురస్కారం లభించిన సందర్భముగా తే.ర.వే.రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, వెన్నెల సాహితీ సంగమం సిద్దిపేట అధ్యక్షులు వంగర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్కపెల్లి యాదగిరి, వంగా గాలిరెడ్డి , అశోక్ రాజు, మహిపాల్, పిడిశెట్టి రాజు, మహేందర్, ఏసురాజు కవులు కళాకారులు, రచయితలు కొంకుల్ల ఎల్లయ్య బృందాన్ని అభినందించారు.

గజ్వేల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్



నవతెలంగాణ-గజ్వేల్

15వ ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ మహాసభల్లో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరషన్ ఎస్ఎఫ్ఐ 1970 కేరళ కేరళ రాష్ట్రం త్రివేండ్రం ప్రాంతంలో డిసెంబర్ 29, 30, 31 రోజుల్లో ఏర్పడిందన్నారు. ఆ రోజు నుంచి ఇప్పటివరకు నిరంతరం విద్యార్థుల కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహించిందన్నారు. కాస్మోటిక్ మేస్ ఛార్జీలు పెంచాలని పోరాడుతుందన్నారు. దేశంలో శాస్త్రీయ విద్య కావాలనీ లక్ష్యంగా పెట్టుకొని దానికోసం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ గత మహాసభ నుంచి ఇప్పటివరకు అనేక పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించిందన్నారు. ఈ మహాసభల్లో నూతన కమిటీగా 13 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో నూతన అధ్యక్ష కార్యదర్శులు గా ప్రవీణ్, నాచారం శేఖర్ ఉపాధ్యక్షులుగా నరేష్ వేముల ప్రవీణ్ సహకార్యదర్శులుగా ప్రణయ్, శివ కుమార్, కమిటీ సభ్యులుగా భరత్, సందీప్, ప్రవీణ్, సిద్ధార్థ్, మహేష్, ప్రవీణ్, సంపత్‌తో గజ్వేల్ డివిజన్ నూతన కమిటీ ఏర్పడిం దని సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అరవింద్ ప్రకటించారు. ఈ నూతన కమిటీ భవిష్యత్తులో అనేక పోరాటం నిర్వహించి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు.

ఆనందోత్సహాలతో హెూలీ వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని అయా గ్రామాల్లో ప్రజలు హెూలీ పండుగ వేడుకలను సోమవారం ఆనందోత్సహాలతో నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, యువత, లయన్స్ క్లబ్ సభ్యులు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలను జరిపారు.

ఘనంగా హెూలీ పండుగ సంబరాలు

నవతెలంగాణ-మర్కుక్: మండల ప్రజలకు మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు సోమవారం హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హెూలి పండుగా సందర్భంగా ఒక్కరిపై ఒకరు రంగులు చల్లుతూ హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాలలో చిన్నారులు ఉదయం నుండే గల్లీ గల్లీలో హెూలీ సంబరాలు నిర్వహించారు. హెూలీ పండుగ సందర్భంగా అందరూ కలిసి హెూలీ ఆడుకోవడం చాలా ప్రత్యేకమని సిరి సంపదలు ఎన్ని ఉన్నా స్నేహబంధం ఎంతో గొప్పదని అందరూ ఆప్యాయంగా ఒక్కరినొక్కరూ పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, వివిధ పార్టీల నాయకులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: హెూలీ పండుగ పురస్కరించుకొని వాసవి క్లబ్ వనిత వారి ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్‌లోని విఎల్ఆర్ అపార్ట్మెంట్ కుటుంబ సభ్యుల మధ్య హెూలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మర్యాల వాణి మాట్లాడుతూ మన సంస్కృతిలో భాగంగా ప్రతి ఒక్క పండుగకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులను చల్లుకొని ఆనందంగా పండగ నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు పట్టణంలోని విక్టరి టాకీస్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. సంఘం జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు సింగోజు జనార్ధన్, శ్రీనాకర్ రెడ్డి, నర్సారెడ్డి, మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ, హిందూ బంధువుల ందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి మనిషి జీవితంలో ఆనందాల హరివిల్లు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రపంచం ఈరోజు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి చూపుతుందని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ కుటుంబ వ్యవస్థకు మార్గ నిర్దేశం చేస్తున్నాయన్నారు. ప్రపంచ శాంతికి భారతీయ సంస్కృతి మూలమని, భారతీయ సంస్కృతి పట్ల ఆసక్తి చూపెడుతు న్నాయని, ప్రతి పౌరుడు తమ సంస్కృతి పరిరక్షించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మన సంస్కృతిలో మనకు అభివృద్ధికి సహకరిస్తున్న చెట్లను, జంతువులను, ప్రకృతి పరిరక్షణ పండుగ హెూలీ అని అన్నారు. జిల్లా బాధ్యులు, మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొమురవెల్లి: మండలంలోని పలు గ్రామాలలో హెూలీ పండుగను పురస్కరించుకుని పెద్దలు, యువతీ యువకులు, పిల్లలు హెూలీ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వరుసైనవాళ్ళపై రంగులు పోసి మురిసిపోయారు. హ్యాపీ హెూలీ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సోమవారం హెూలీ పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరిపారు. ఉదయం నుంచే తమ తమ గ్రామాలలో చిన్న పెద్ద తేడా లేకుండా చిన్నారులు, పెద్దలు, యువతీ యువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకొని హెూలీ పండుగలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ-రాయపోల్: హెూలీ పండుగ సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హెూలీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు అందరూ ఉల్లాసంగా సంతోషంతో ఒకరిమీద ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల కేంద్రంలో యువత పెద్ద ఎత్తున హెూలీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రంగుల పండుగ హెూలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా రంగులను స్నేహితులపై, కుటుంబ సభ్యుల, బంధువులపై చల్లుకుంటూ ఎంతో ఉత్సాహంగా చేసుకునే పండగ. హెూలీ పండుగ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు వస్తుంది.ఇదే రోజు గ్రామాలలో కాముని దహనం నిర్వహిస్తారు. హెూలీ పండుగరోజు రంగులను వరసైన వారి మీద చల్లుతూ ఉత్సాహంతో, సంతోషంతో గడుపుతారు. ఈ వేడుక రాబోయే ఆనందకర వసంత రుతువుకు స్వాగత సన్నాహమే హెూలీ పండుగ. హెూలీ పండుగ పెద్ద వాళ్ళకు భక్తిని పంచుతూ, చిన్నారులకు, యువతకు ఆనందాన్ని చేకూర్చుతూ వినోదాల సంబరాలను పంచిపెడుతోంది. కాబట్టి ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తారు.హెూలీ వేడుకలలో యువకులు సతీష్, బాలకృష్ణ, స్వామి, వంశీ, బాలకృష్ణ, లింగం, కరుణాకర్, చింటూ, శ్రీకాంత్, భాను పసాద్,రజనీకాంత్,కనకయ్య, బన్నీ, శివకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పోలీస్ బ్యూరో చైర్మన్‌గా శ్రీరాములు

నవ తెలంగాణ-మిరు దొడ్డి

దళిత బహుజనులకు ఎలాంటి అన్యాయం జరిగినా వారి పక్షాన ఉంటానని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర పోలీస్ చైర్మన్ రాగం శ్రీరాములు అన్నారు, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, బైరి రమేష్ లకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దళిత బహుజన హక్కుల పరిరక్షణకు ముందుంటానని తెలిపారు.



హోలీ సంబరాల దృశ్యమాలిక





























